జీవుల్లో పోషణ-రకాలు

- **స్వయం పోషకాలు:** ఆహారాన్ని తామే తయారు చేసుకునే జీవులు.

  ఉదా: కిరణజన్య సంయోగ క్రియ ద్వారా పిండి పదార్థాలను తయారు చేసుకునే మొక్కలు, కొన్ని రకాల బ్యాక్టీరియాలు.
- **హర్బీవోర్స్:** శాఖాహారులకు ఇంగ్లిష్ పదమే హర్బీవోర్స్.

  ఉదా: వృక్ష సంబంధ ఆహారాన్ని తీసుకునే కుందేలు, మేక, ఒంటె మొదలైనవి.
- **కార్నివోర్స్:** మంసాహారులను కార్నివోర్స్ అంటారు.

  ఉదా: పులి, సింహం, కుక్క.

  మాంసాహార మొక్కలకు ఉదాహరణ: నెపం దిస్, డ్రాసిరా, డయోనియా, యుట్రికులేరియా.. ఇవి కీటకాహార మొక్కలు. ఇవి పెరిగే నేలల్లో నత్రజని లోపం కనిపిస్తుంది.
- **పుతికాహారులు:** కుళ్లిన పదార్థాలను ఆహా రంగా తీసుకునే జీవులు.

  ఉదా: శిలీంద్రాలు, ఈగలార్వా.
- **సాంగ్వి వోరస్ జీవులు:** రక్తాన్ని పీలుస్తూ జీవించేవి.

  ఉదా: జలగ, దోమలు, నల్లి.

1. వీటిలో సాంగ్వీవోరస్ జీవీ?

ఎ) కుందేలు బి) బ్యాక్టీరియా సి) దోమ డి) పులి

2. లాలాజల ప్రభావం వల్ల మానవుడి నోటిలో ప్రధానంగా జీర్ణమయ్యే పదార్థాలు?

ఎ) పిండి పదార్థాలు బి) కొవ్వులు సి) మాంసకృత్తులు డి) విటమిన్‌లు

3. లాలాజలంలోని బ్యాక్టీరియాను నాశనం చేసే ఎంజైమ్?

ఎ) లైఫేజ్ బి) సూక్రేస్ సి) లైసోజైమ్ డి) న్యూక్లియేస్

4. వీటిలో ఆమ్ల లక్షణం ఉన్న జీర్ణరసం?

ఎ) లాలాజలం బి) జఠరరసం సి) పైత్యరసం డి) ఆంత్రరసం

5. వీటిలో ఎంజైమ్ కానిది?

ఎ) అడినోసిన్ ట్రై ఫాస్ఫేట్ బి) లైసోజైమ్ సి) న్యూక్లియేస్ డి) లాక్టేస్

6. మంప్స్ ఏ అవయవాలకు సంబంధించిన వ్యాధి?

ఎ) శోషరస కణుపులు బి) లాలాజలగ్రంథులు సి) నాలుక డి) దవడ ఎముక

7. వీటిలో వైరస్ వల్ల వచ్చే వ్యాధి?

ఎ) టైఫాయిడ్ బి) మలేరియా సి) మంప్స్ డి) అమీబిక్ డీసెంట్రీ

8. మానవుడి జీర్ణనాళంలో ఏ ఆహార పదార్థాలు జీర్ణమవడం వల్ల గ్లిసరాల్ అనే అంత్య ఉత్పన్నం

ఏర్పడుతుంది?

ఎ) ప్రొటీన్‌లు బి) కార్బోహైడ్రేట్స్ సి) కొవ్వులు డి) కేంద్రక ఆమ్లాలు

9. లైపేస్ అనే ఎంజైమ్ ఏ పదార్థాల జీర్ణక్రియలో తోడ్పడుతుంది?

ఎ) ప్రొటీన్‌లు బి) కొవ్వులు సి) పిండి పదార్థాలు డి) విటమిన్‌లు

10.జత పరచండి.

A. ఆస్కార్బిక్ ఆమ్లం 1. విటమిన్ డి

B. రెటినాల్ 2. విటమిన్ B_7

C. బయోటిన్ 3. విటమిన్ ఎ

D. కాల్సిఫెరాల్ 4. విటమిన్ సి

ఎ) A-4 B-3 C-2 D-1

బి) A-1 B-3 C-2 D-4

సి) A-4 B-2 C-3 D-1

డి) A-1 B-2 C-3 D-4

11.జీర్ణప్రక్రియలో మొదట జీర్ణమయ్యే పదార్థాలు?

ఎ) కొవ్వులు బి) పిండిపదార్థాలు సి) ప్రొటీన్‌లు డి) కేంద్రక ఆమ్లాలు

12.జత పరచండి.

A. ప్రొటీన్‌లు 1. అమైనో ఆమ్లాలు

B. కొవ్వులు 2. కొవ్వు ఆమ్లాలు

C. పిండిపదార్థాలు 3. గ్లూకోస్

ఎ) A-1 B-2 C-3 బి) A-2 B-1 C-3

సి) A-3 B-2 C-1 డి) A-1 B-3 C-2

13.పెరోటిడ్ గ్రంథులు అంటే?

ఎ) జఠర బి) లాలాజల సి) క్లోమం డి)థైరాయిడ్

14.ఏ వ్యాధులు రాకుండా ఎంఎంఆర్ వ్యాక్సిన్ ఇస్తారు?

ఎ) మెనింజైటీస్, మీసిల్స్, రాబిస్ బి) మీసిల్స్, మంప్స్, రాబిస్

సి) మీసిల్స్, మంప్స్, రూబెల్లా డి) మీసిల్స్, మెనింజైటీస్, రూబెల్లా

15.'సాల్మోనెల్లా టైపా' అనే బ్యాక్టీరియా మానవుని ఏ జీర్ణనాళ భాగాన్ని బలహీనం చేస్తుంది?

ఎ) జీర్ణాశయం బి) చిన్నపేగు సి) పెద్దపేగు డి) ఆహారవాహిక

16.పెద్దపేగుకు సంబంధించిన వ్యాధి?

ఎ) టైఫాయిడ్ బి) మంప్స్ సి) కామెర్లు డి) అమీబిక్ డీసెంట్రీ

17.'ఎంటరిక్' ఫివర్‌ను కలిగించే కారకం?

ఎ) బ్యాక్టీరియా బి) వైరస్ సి) ప్రోటోజోవా డి) గుండ్రటి పురుగు

18.రసాయన పరిశ్రమలతో పోల్చే శరీరంలోని అవయవం?

ఎ) క్లోమం బి) ప్లీహం సి) కాలేయం డి) మెదడు

19.పైత్యరసం ఏ పదార్థాలు జీర్ణం కావడానికి తోడ్పడుతుంది?

ఎ) కొవ్వులు బి) ప్రొటీన్‌లు సి) పిండిపదార్థాలు డి) కేంద్రక ఆమ్లాలు

20.జీర్ణనాళంలోని ఏ భాగంలో ఎక్కువ శాతం జీర్ణక్రియ జరుగుతుంది?

ఎ) జీర్ణాశయం బి) నోరు సి) చిన్నపేగు డి) పెద్దపేగు

21.పైత్యరసంలో ఉండే ఎంజైమ్?

ఎ) లైపేస్ బి) అమైలేస్ సి) సూక్రేస్ డి) ఏదీ కాదు

22.శరీరంలోని అతి పెద్ద గ్రంథి?

ఎ) థైరాయిడ్ బి) కాలేయం సి) క్లోమం డి) పిట్యూటరీ

23.జీర్ణక్రియలో పాల్గొనే ఎంజైమ్‌లు ఏ జీవ రసాయన క్రియలను ఉత్తేజపరుస్తాయి?

ఎ) హైడ్రోజినైజేషన్ బి) జలవిశ్లేషణ సి) సంశ్లేషణ డి) ఏవీ కావు

24.ఎంజైములన్నీ రసాయనికంగా?

ఎ) పిండి పదార్థాలు బి) ప్రొటీన్‌లు సి) కొవ్వులు డి) పైవన్నీ

25.జీర్ణమైన ఆహార పదార్థాలు ఏ భాగంలో ఎక్కువ శాతం శోషణం చెందుతాయి?

ఎ) పెద్దపేగు బి) చిన్నపేగు సి) జీర్ణాశయం డి) ఆహారవాహిక

26.మానవుడి జీర్ణవ్యవస్థలో జీర్ణం కాని పదార్థం?

ఎ) కొవ్వులు బి) పిండిపదార్థాలు సి) సెల్యులోస్ డి) ప్రొటీన్‌లు

27.నాలుగు గదుల జీర్ణాశయమున్న జంతువు?

ఎ) మానవుడు బి) కోతి సి) ఆవు డి) కోడి

28.దంతాలకు ఎనామిల్(పింగాణీ పొర) ద్రుఢంగా ఏర్పడటానికి తోడ్పడే మూలకం?

ఎ) కాల్షియం బి) ఫ్లోరిన్ సి) మెగ్నీషియం డి) పాస్పరస్

29.తాగునీటిలో ఏ మూలకం ఎక్కువైతే దంతాలు పసుపురంగులోకి మారుతాయి?

ఎ) ఐరన్ బి) కాల్షియం సి) క్లోరిన్ డి) ఫ్లోరిన్

30.పట్టుపురుగుల్లోని ఏ గ్రంథులు మార్పు చెంది పట్టు గ్రంథులుగా మారుతాయి?

ఎ) జఠర బి) లాలాజల సి) కాలేయం డి) పిట్యూటరీ

31.జత పరచండి.

A. కాలేయం 1. గవద బిళ్లలు

B. చిన్న పేగు 2. ఎంటరిక్ జ్వరం

C. పెద్ద పేగు 3. అమీబియాసిస్

D. లాలాజల గ్రంథులు 4. సిర్రోసిస్

ఎ) A-2 B-1 C-3 D-4

బి) A-1 B-2 C-3 D-4

సి) A-4 B-2 C-3 D-1

డి) A-4 B-3 C-2 D-1

32.జత పరచండి.

A. ఎండిన ద్రాక్ష 1. ఐరన్

B. పుట్ట గొడుగులు 2. విటమిన్–ఎ

C. పాలు 3. ప్రొటీన్‌లు

D. క్యారెట్ 4. కాల్షియం

ఎ) A-4 B-3 C-2 D-1

బి) A-4 B-2 C-3 D-1

సి) A-1 B-4 C-3 D-2

డి) A-1 B-3 C-4 D-2

33.స్వజాతి భక్షణ(కనిబాలిజం)ను ప్రదర్శించే జంతువు?

ఎ) తేలు బి) రాజనాగు సి) పందులు డి) పైవన్నీ

34.యాంటి యాక్సిడెంట్‌గా పని చేసే విటమిన్?

ఎ) $బి_1$ బి) $బి_7$ సి) సి డి) డి

35.శరీరంలోని కొలెస్టెరాల్ నుంచి ఉత్పత్తయ్యే విటమిన్?

ఎ) ఎ బి)డి సి) ఇ డి) కె

36.వీటిలో నాలుక లేని జంతువు?

ఎ) చేప బి) కోడి సి) మొసలి డి) మానవుడు

37.కండరాల్లోని ప్రధాన ప్రొటీన్?

ఎ) ఆస్సిన్ బి) కెరాటిన్ సి) మయోసిన్ డి) కెసిన్

38.వీటిలో ప్రొటిన్‌కానిది?

ఎ) కెసిన్ బి) మయోసిన్ సి) ప్రతి రక్షకాలు డి) గ్లైకోజన్

39.కాలేయంలో నిల్వ ఉండేవి?

ఎ) ఐరన్ బి) గ్లైకోజన్ సి) విటమిన్–ఎ డి) పైవన్నీ

40.విటమిన్–హెచ్ అంటే?

ఎ) బయాటిన్ బి) రెటినాల్ సి) థయామిన్ డి) రైబోఫ్లావిన్

41.కన్నీటి గ్రంథులు ఆరోగ్యంగా ఉండటానికి తొడ్పడే విటమిన్?

ఎ) $బి_1$ బి) సి సి) ఇ డి) ఎ

42.జీర్ణమైన ఆహార పదార్థాలు శోషణం చెందిన తర్వాత మొదట ఏ అవయవానికి సరఫరా అవుతాయి?

ఎ) మెదడు బి) కాలేయం సి) ప్లీహం డి) గుండె

43.శరీరంలో కొవ్వులను తయారు చేసే అవయవం?

ఎ) కాలేయం బి) కండరాలు సి) గుండె డి) మెదడు

44.క్రోమోజోమ్‌ల నిర్మాణంలో ప్రధాన మూలకం?

ఎ) కాల్షియం బి) హైడ్రోజన్ సి) నైట్రోజన్ డి) ఆక్సిజన్

45.ప్రొటీన్‌లను తయారు చేసే కణాంగం?

ఎ) మైటోకాండ్రియా బి) కేంద్రకాంశం సి) రైబోసోమ్ డి) లైసోసోమ్

సమాధానాలు

1 సి	2 ఎ	3 సి	4 బి	5 ఎ
6 బి	7 సి	8 సి	9 బి	10 ఎ
11 బి	12 ఎ	13 బి	14 సి	15 బి
16 డి	17 ఎ	18 సి	19 ఎ	20 సి
21 డి	22 బి	23 బి	24 బి	25 బి
26 సి	27 సి	28 బి	29 డి	30 బి
31 సి	32 డి	33 డి	34 సి	35 బి
36 ఎ	37 సి	38 డి	39 డి	40 ఎ
41 డి	42 బి	43 ఎ	44 సి	45 సి